క్లుప్తంగా

మతోన్మాద, ఫాసిస్టు బీజేపీకి గుణపాఠం

ఐనవోలు : కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాన్ని మతోన్మాద, ఫాసిస్టు బీజేపీకి ప్రజల చేతిలో గుణపాఠంగా సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య శనివారం ఓ ప్రకటనలో అభివర్ణించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాల, మైనార్టీల, మహిళల, మేథావులకు భద్రత కరువైందని ఆందోళన వెలిబుచ్చారు. క్రైస్తవులు, మైనార్టీలు, బడుగులు, మేథావులపైనా దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలనూ విస్మరించడంతోపాటు వంట గ్యాస్, తదితర అన్ని నిత్యావసర సరుకుల ధరలనూ కేంద్రం భారీగా పెంచి పేదలను మరింత దారిద్ర్యంలోకి నెట్టిందని తెలిపారు. తెలంగాణలోనూ బీజేపీకి గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు. పాలకుల తప్పుడు విధానాలపై ఐక్యపోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు.

చికిత్స పొందుతున్న రైతు మృతి

కమలాపూర్ : ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడు పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. మండలంలోని అంబాల గ్రామానికి చెందిన రైతు గోపగాని మల్లయ్య (65) ఈనెల 12న తన వరి ధాన్యం ఆరబోసిన కల్లం వద్దకు వెళ్తుండగా బుచ్చయ్య మామిడి తోట సమీపంలోని రోడ్డుపై హనుమకొండ నుంచి అంబాల వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ఆయన్ను 108 అంబులెన్స్ ద్వారా వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మల్లయ్య అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధుడు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు



పరకాల : మూడ్రోజులుగా వృద్ధుడు కనిపించడం లేదంటూ అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై శివకృష్ణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఇనుగాల కొంరయ్య ఈనెల 28న ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. అతడి తిరిగి రాకపోవడంతో అతడి కొడుకు కిషోర్, కుటుంబీకులు బంధువుల, తెలిసిన వాళ్ల ఇళ్లలో వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మల్లయ్య కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. వృద్ధుడి సమాచారం ఎవరికైనా తెలిస్తే సీఐ కిషన్‌కు సెల్ నంబర్ 8712685224, ఎస్సై శివకృష్ణకు 9502655598 లేదా 8555081351, 9705462747 సెల్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

మిత్రుడి కుటుంబానికి రూ.50 వేలు సాయం



దామెర : మండలంలోని దుర్గంపేట్ గ్రామానికి చెందిన కూనమల్ల సురేందర్ కుటుంబానికి అతడి పదో తరగతి నాటి మిత్రులు రూ.50 వేలు సాయం అందించారు. సురేందర్ అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో అతడితో కలిసి 1997–98లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. నగదు సాయం అందించారు. సురేందర్ కుటుంబానికి భవిష్యత్‌లోనూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో సురేందర్ స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాల్లో పూజలు



ఆత్మకూరు : మండలంలోని హనుమాన్ ఆలయాల్లో భక్తులు శనివారం పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆలయంలో అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, గూడెప్పాడ్‌లోని ఆలయంలో ఆరుట్ల కేశవమూర్తి పూజలు చేయించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ మాలధారులు ఇరుముడి కట్టుకున్నారు. ఆయా గ్రామాల్లో హనుమాన్ స్వాములు శోభాయాత్రలు నిర్వహించారు.

‘కర్ణాటక’తో బీజేపీ పతనం షురూ



ఐనవోలు : మాట్లాడుతున్న నమిండ్ల శ్రీనివాస్



పరకాల : విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న శ్రేణులు



శాయంపేట : బాణాసంచా కాల్చుతున్న నాయకులు



నడికూడలో..



ఆత్మకూరులో..



కమలాపూర్‌లో..



ఎల్కతుర్తిలో..

ఐనవోలు : కర్ణాటక ఎన్నికలతో బీజేపీ పతనం షురువైందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో తాజాగా జరిగిన ఎన్నికల్లో గెలుపు సాధించడంతో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పేదలపై భారీగా భారాలు మోపుతోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్, పీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వర్‌రావు, నాయకులు మేట చిరంజీవి, కొత్తూరు సునీల్, యాకర సాంబయ్య, గ్యాదరి భాస్కర్, బరిగల కుమారస్వామి, కట్కూరి బాబు, పైండ్ల సంపత్, బండి సంపత్, మదూరి మల్లేశం, బరిగల భాస్కర్, అరూరి అశోక్, బండి రమేష్, ఇలసారపు రాజు, కొత్తూరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. అక్కడి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు అలీ, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, నాయకులు దేవు పరమేశ్, పోరండ్ల వేణు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శాయంపేట చౌరస్తాలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, చింతల భాస్కర్, ప్రవంచరెడ్డి, ప్రకాష్, రమేష్, జగన్, సతీష్, బగ్గి రవి, మారపల్లి రవీందర్, మార్కండేయ, రఫీ, రవిపాల్, కుమారస్వామి, శంకర్, సదానందం, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, డి.శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, స్వామి, రవీందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో టపాసులు పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, నాయకులు చిమ్మని దేవిరాజు, పర్వతగిరి రాజు, పూజారి రాము, రేవూరి జైపాల్ రెడ్డి, రవి, కిరీటి తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ జంక్షన్‌లో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండవు చరణ్ పటేల్ మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని అయిలయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నాయకులు కంభంపాటి ప్రసాద్, విష్ణుదాసు వంశీధర్‌రావు, కొండ రమేష్, కొండపాక మనీష్, ఆకినపెల్లి భిక్షపతి, వీరేశం, కిన్నెర కృష్ణమూర్తి, పోతిరెడ్డి ఓదెలు, తిరుపతి, ప్రభాకర్, ఎన్ఎస్‌యూఐ నాయకులు హనుమాన్ ప్రసాద్, అమ్జద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం వద్ద హనుమకొండ–కరీంనగర్ ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుకినె సంతాజీ, ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్ దాట్ల రాముడు, నాయకులు గూటం జోగిరెడ్డి, ముప్పు మహేందర్, మండ సుమన్‌గౌడ్, హింగె శ్రీకాంత్, గొర్రె మహేందర్, శనిగరం వెంకటేష్, పాక రమేష్, కట్కూరి గౌతమ్, అంబాల శ్రీకాంత్, గొడిశాల నరేష్, గుడెల్లి నవీన్, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరుతోనే జేపీఎస్ ఆత్మహత్య



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు, ప్రజలు

- కొవ్వొత్తులతో ర్యాలీ

పరకాల : బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుతోనే జూనియర్ పంచాయతీ కార్యదర్శి (జేపీఎస్) సోనీ ఆత్మహత్యకు పాల్పడిందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆరోపించారు. ఆ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోనీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయకపోగా ఆందోళన విరమించి విధులకు హాజరు కాకుండా ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ బెదిరింపు వల్లే సోనీ ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే సోనీ కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరింత పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ.జయంత్‌లాల్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, కోశాధికారి మంతెన సంతోష్, నాయకులు దార్న నారాయణ దాసు, బీరం రాజిరెడ్డి, ముత్యాల దేవేందర్, మెంతుల సురేష్ పాల్గొన్నారు.

‘మిషన్ వాత్సల్య’తో అనాథలకు మేలు



దరఖాస్తులను పరిశీలిస్తున్న చైర్మన్, సర్పంచ్ సాంబశివరెడ్డి

నడికూడ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘మిషన్ వాత్సల్య’ పథకంతో అనాథలకు మేలు జరుగుతుందని నర్సక్కపల్లె సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన బాలల సంరక్షణ కమిటీ సమావేశంలో ‘మిషన్ వాత్సల్య’ లబ్ధి కోసం అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సర్పంచ్ సాంబశివరెడ్డి మాట్లాడారు. గ్రామం నుంచి 20 మంది దరఖాస్తు చేసుకోగా అర్హమైనవిగా గుర్తించినట్టు తెలిపారు. అర్హుల వివరాలను ప్రభుత్వానికి పంపి లబ్ధి చేకూరేలా చొరవ తీసుకుంటామని చెప్పారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగుర్ల ధర్మారావు, అంగన్‌వాడీ టీచర్లు సరిత, కొడెపాక సుప్రియ, రజని, లక్ష్మి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

- ‘క్రీస్తుజ్యోతి’లో ఎమ్మెల్సీ కడియం ప్రార్థన



కడియంను ఆశీర్వదీస్తున్న పాల్సన్ రాజ్

ధర్మసాగర్ : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆకాంక్షించారు. మండలంలోని కరుణాపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం (చర్చి)ని ఆయన కుటుంబ సమేతంగా శనివారం సందర్శించి ప్రార్థన చేశారు. తొలుత ఆయన చర్చిని, అందులోని వసతులను పరిశీలించారు. భక్తుల కోసం కల్పిస్తున్న సదుపాయాలు, ఇతర అంశాలపై వ్యవస్థాపకులైన డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్, డాక్టర్ గోప్పు జయప్రకాష్‌లతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన చేశారు. నియోజకవర్గ ప్రజల జీవితాలు అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా తనను దీవించాలని ఏసుక్రీస్తును వేడుకున్నారు. ఆలయ అభివృద్ధి, ఇతర అవసరాలకు తాను అండగా ఉంటానని వ్యవస్థాపకులకు భరోసా ఇచ్చారు. కడియం కుటుంబాన్ని మందిర వ్యవస్థాపకులు డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్, డాక్టర్ గోప్పు జయప్రకాష్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కలకోటి అనిల్ కుమార్, మునిగాల యాకుబ్, ఎర్రబెల్లి శరత్, పెసరు రమేష్, పెద్దపెండ్యాల మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు, నాయకులు మాదాసి యాదగిరి, వాంకుడోతు మొగిలి, బొడ్డు ప్రదీప్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ దంపతుల ఔదార్యం

- ఇంటర్ టాపర్‌కు రూ.10 వేల ప్రోత్సాహకం



విద్యార్థినికి నగదు అందజేస్తున్న ఎంపీటీసీ దంపతులు

కమలాపూర్ : ఇంటర్మీడియెట్ పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజీ విద్యార్థి మెండు వర్షితకు కమలాపూర్–1 ఎంపీటీసీ దంపతులు మెండు రాధిక రమేష్ రూ.10 వేలు ప్రోత్సాహక నగదు సాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన రాంబాబు–స్వర్ణలత దంపతుల కూతురు వర్షిత ఇంటర్ బైపీసీ చదివింది. ఆమె ఇంటర్ పరీక్షల్లో 986 మార్కులు సాధించి కాలేజీ, మండల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా వర్షిత ఇంటికి ఎంపీటీసీ దంపతులు రాధిక రమేష్ శనివారం వెళ్లి ఆమెను సన్మానించి సత్కరించారు. స్వీట్లు అందించి అభినందించారు. అనంతరం వర్షితకు రూ.10 వేలు నగదు అందించి మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకుని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు కొనసాగించే విషయంలో తాము అండగా ఉంటామని చెప్పారు.

జన ఆరోగ్య కమిటీల ఏర్పాటు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఫర్హీన్ సుల్తానా

ఐనవోలు : మండలంలోని నందనం, పున్నేలు, పంథిని సబ్‌సెంటర్లలో జన ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేసినట్టు మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని నందనం గ్రామంలోని పల్లె దవాఖానాలో శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అన్ని పల్లె దవాఖానాల్లో ఆరోగ్య కమిటీలు ఏర్పాటు చేయడానికి నిర్ణయించిందని తెలిపారు. కమిటీలో స్థానిక సర్పంచ్ చైర్‌పర్సన్‌గా, పల్లె డాక్టర్ సభ్యుడు, కన్వీనర్‌గా ఉంటారని చెప్పారు. కమిటీ ప్రతినెలా మూడో శనివారం సమావేశమై మెడికల్ అవసరాలకు సంబంధించిన వివరాలను మెడికల్ ఆఫీసర్‌కు తెలియజేయాలని సూచించారు. ‘ఆయుష్మాన్ భారత్ పోర్టల్’లో వివరాలు నమోదు చేస్తామని, అనంతరం నేరుగా పల్లె దవాఖానాలకు ఫండ్ సాంక్షన్ అవుతుందని తెలిపారు. సబ్‌సెంటర్లలో 93 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సబ్ సెంటర్లు బలోపేతం కానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా పల్లె దవాఖానాల్లో డాక్టర్లు ఫర్హీన్ సుల్తానా, కుసుమ, నవీన్ మాట్లాడారు. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకర మంజుల, నాయకులు సమ్మెట మహేష్, యాకర సాంబయ్య, ఆశాలు బుర్ర శోభారాణి, సృజన, రాజేశ్వరి, సరళ, రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక ఆరోగ్యం



స్పోర్ట్స్‌మీట్‌లో వాసవీ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు

దేశాయిపేట: క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ఆరోగ్యం లభిస్తుందని వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ తోట నర్సయ్య లింగం తెలిపారు. వాసవీ క్లబ్ రీజియన్–4 చైర్మన్ డాక్టర్ వల్లా పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో దేశాయిపేటలోని సీకేఎం కళాశాల గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన ‘రీజియన్ స్పోర్ట్స్ మీట్’కు నర్సయ్య లింగం ముఖ్యఅతిథిగా హాజరై మారథాన్, చెస్, షటిల్ విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.శశిధర్‌రావు, దొడ్డ మోహన్‌రావు, కార్తీక్ సుతారి, మోహన్, నాగేశ్వర్‌రావు, కిషోర్, రమేష్, లక్ష్మణ్, నాగరాజ్ పాల్గొన్నారు.